www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -304 ఆదివారం19 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## 65 లక్షల మందికి ఆస్తి హక్కు కార్డులు

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ**

**ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ**



న్యూఢిల్లీ **జనవరి 18** (ప్రజావినికిడి,): ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్,మిగతాది 2లో...

# 3,500 కోట్లతో ఎస్‌టీటీ డేటా సెంటర్

**శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం**

హైదరాబాద్,**జనవరి 18** (ప్రజావినికిడి,): తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.



## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

**వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత**

**లోకల్ బాడీలో మాది ఒంటరి పోరాటమే**

**బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,**జనవరి 18** (ప్రజావినికిడి,): కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.మిగతాది 2లో...



**అధికారుల వేధింపులు తాళలేక..**


## బ్యాంకులోనే రైతు ఆత్మహత్య

**కిస్తీ కట్టలేదని ఐసిఐసిఐ అధికారుల**

**దారుణం బ్యాంక్‌లోనే పురుగుల**

**మందు తాగి ఆత్మహత్య చేసుకున్న**

**రైతు దేవ్‌రావు ఆదిలాబాద్‌లో ఘటన**


2లో.

## ఇది ప్రభుత్వం చేసిన హత్య

**రుణమాఫీ, రైతు భరోసా**

**అందకనే దేవ్‌రావు ఆత్మహత్య**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**ఆత్మహత్యలు వద్దంటూరైతన్నలకు విజ్ఞప్తి**



హైదరాబాద్:**జనవరి 18** (ప్రజావినికిడి,): కాంగ్రెస్ సర్కారు రుణమాఫీ చేయకపోవడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదుపూర్‌కు చెందిన జాదవ్ దేవరావు అనే రైతు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.తన పేరిట రుణం ఉన్న బ్యాంకులోనే పురుగుల మందు తాగి బలన్మరణానికి పాల్పడ్డాడంటే, రుణభారం ఎంత మానసిక వేదనకు గురిచేసిందో అర్థమవుతోందన్నారు. అన్నదాత నిండు జీవితం బలికావడానికి ప్రభు త్వం రుణమాఫీ పేరిట చేసిన మహా మోసంతో పా టు రైతు వ్యతిరేక విధానాలే కారణమన్నారు.మిగతాది 2లో...

## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

**సొంత నిధులతో ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ**

**మరమ్మత్తులు చేపట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశం**


2లో

## సెమీ కండక్టర్ పరిశ్రమపై ముందడుగు

**పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చిన ఎఎస్ఐఎ ప్రతినిధులు**


2లో

**చీకుర్తి సుదర్శన్, మామిడిపల్లి గ్రామ యువకుల & వాలీబాల్ అసోసియేషన్ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో**

**5వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ - 2025**

**Open to all volleyball tournament**

మజీద్ మామిడిపల్లి యూత్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలియజేయునది ఏమనగా ప్రాథమిక పాఠశాల వాలీబాల్ గ్రౌండ్, గ్రామం మజీద్ మామిడిపల్లి, మండలం నందిగామ, జిల్లా రంగారెడ్డి నందు రాష్ట్ర సాయి వాలీబాల్ క్రీడా ఉత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించబడినది. కావున టోర్నమెంట్ ని విజయవంతం చేయగలరని మనవి.

**తేది: 18 మరియు 19 జనవరి 2025**

| ఓపెన్ టు ఆల్ విభాగం | రూరల్ విభాగం |
|---|---|
| మొదటీ బహుమతి 50,000/- | మొదటీ బహుమతి 20,000/- |
| రెండో బహుమతి 25,000/- | రెండో బహుమతి 10,000/- |
| మూడో బహుమతి 10,000/- | మూడో బహుమతి 5,000/- |

1. ఎంట్రీ ఫీస్ 300/-
2. 18-01-2025 ఉ॥ 10:00 గంటలకు వచ్చిన జట్లకు ఎంట్రీ ఫీస్ ఉండదు.
3. నిర్ణయిత సమయంలో రాని జట్లు క్రాస్ చేయబడును.
4. ఒక జట్టులో ఆడిన ఆటగాడికి వేరే జట్టులో అవకాశం ఉండదు.
5. వీక్షకులకు మరియు క్రీడాకారులకు భోజన సౌకర్యం కలదు.
6. ప్రతి ఆటగాడు యూనిఫామ్ ధరించి పోటీల్లో పాల్గొనగలరు.
7. రూరల్ విభాగంలో పాల్గొన ఆటగాళ్ళు సొంత గ్రామానిక ఆడాలి అధార్‌కార్డ్ తప్పనిసరి.
8. రూరల్ విభాగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ మరియు రంగారెడ్డి జిల్లాలోని క్రీడాకారులకు మాత్రమే అనుమతి.
9. ఎంపైర్ మరియు ఆర్గనైజింగ్ నిర్ణయం తుది నిర్ణయం. ఆటగాళ్ళు ఈ విషయంలో నిర్వాహకులకు సహకరించవలెను.
10. రెండు రోజుల వాలీబాల్ టోర్నమెంట్ కావున సకాలంలో విచ్చేయగలరు.





**ఆర్గనైజర్స్**

ఏ. మహేష్ 8328425794, ఏ. శ్రీధర్ 9948393155
షఫీ 9948631724, వినయ్ 6303992124
రవి 9542208552

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

**(మొదటి పేజీ తరువాయి)**
ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలోని వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే.. అదే విధానాన్ని కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. చెరువుల కబ్జాను అరికట్టే చట్టం గతంలో కూడా ఉందని.. పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందన్నారు. మెట్రో రెండో దశకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని.. అది తమ బాధ్యత అని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క భాజపాకు మాత్రమే ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీపై కేంద్ర మంత్రి, టీ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపైన కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఎంపిక కావాలంటే తప్పకుండా ఆర్ఎస్ఎస్ బ్యాక్‌గ్రౌండ్ ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. రెండుసార్లు బీజేపీ క్రియాశీలక సభ్యత్వం ఉన్న చాలు లేదా రెండుసార్లు బీజేపీ గుర్తుపై పోటీ చేసినా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. మేడ్చల్ ఎంపీ ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అధిష్ఠానమే నిర్ణయిస్తుందని.. హైకమాండ్ డెసిషనే ÷నైల్ అని తేల్చి చెప్పారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎవరో అందరికి తెలుసని.. అదే బీజేపీ తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ చెప్పగలదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్?లో నిర్ణయాలు డైనింగ్ టేబుల్?పై జరుగుతాయని ఎద్దేవా చేసిన కిషన్ రెడ్డి.. బీజేపీలో అలా కాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నాడని.. అసలు రేవంత్ రెడ్డి చెబితే ఢిల్లీ ప్రజలకు కాంగ్రెస్‌కు ఓటేస్తారా అని నిలదీశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కిషన్ రెడ్డి జోస్యం చెప్పారు. ఉచితాలకు బీజేపీ వ్యతిరేకం కాదని.. కానీ ప్రజలను మోసం చేయకుండా రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. అలా కాకుండా అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని దివాలా తీయించే పరిస్థితులు తీసుకురావొద్దని సూచించారు. ఇక, నిజామాబాద్?లో కాంగ్రెస్ వల్లే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు అయ్యిందన్న కాంగ్రెస్ నాయకులను ఈడ్చి కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు కిషన్ రెడ్డి.

## అధికారుల వేధింపులు తాళలేక..

# బ్యాంకులోనే రైతు ఆత్మహత్య

ఆదిలాబాద్**జనవరి 18** (ప్రజావినికిడి,):
బ్యాం క్ అధికారుల వేధింపులు, నిర్లక్ష్యంతో ఓ రైతు ప్రాణాన్ని బలితీసుకున్న విషాద సం ఘటన ఆదిలాబాద్ పట్టణంలో శనివారం కలకలం రేపింది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ%బేల మండలం, రేణిగుడా గ్రామానికి చెందిన జాదవ్ దేవ్ రావు అనే రైతు పట్టణంలోని రిమ్స్ పక్కన ఉన్న ఐసిఐసి బ్యాంక్ నుంచి తమ భూమిని మా ర్టిగేజ్ చేయించి నాలుగేళ్ల క్రితం మూడున్నర లక్షల రుణాన్ని తీసుకున్నాడు. అప్పటినుంచి క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తూ వస్తున్నాడు. అయితే ఇటీవల వాయిదా చెల్లించాల్సిన రూ. 25 వేలను సకాలంలో చెల్లించలేకపోయాడు. దీంతో బ్యాంక్ అధికారులు గ్రామానికి వెళ్లి అతనిని తీవ్రంగా వేధించడంతో ఆవేదన చెంది, శనివారం బ్యాంకుకు వచ్చి,



మేనేజర్‌ను కలిసి బయటకు వెళ్ళిపోయాడు. తర్వాత కొద్దిసేపటికి పురుగుల మందు డబ్బాతో బ్యాంకుకు చేరుకొని, దానిని తాగి అక్కడే కూర్చున్నాడు.
ఈ విషయాన్ని గమనించిన సెక్యూరిటీగార్డు, బ్యాంకర్లు అతనిని ఆసుపత్రికి తరలించడంలో తాత్సారం చేయడంతో అక్కడే కుప్పకూలాడు. ఇదంతా అక్కడి సిసి కెమెరాలు రికార్డయింది. ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసి సకాలంలో ఆస్పత్రికి తరలించడంలో చేసిన నిర్లక్ష్యం కారణంగా రైతు ప్రాణాలు కోల్పోయాడని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. నాలుగేళ్ల క్రితం భూమిని మార్టిగేజ్ చేయించి మూడున్నర లక్షల రుణాన్ని తీసుకున్నాడని, అప్పటినుంచి క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లిస్తూనే ఉన్నాడని మృతుడి అన్న కుమారుడు జాదవ్ కృష్ణ సోదరుడు జాదవ్ హేమలల్లు తెలిపాడు. తమకు న్యాయం జరగాలని కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ పాయల శంకర్ బ్యాంకుకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికీ అన్నం పెట్టే రైతులు ఇలా ఆత్మహత్యలు చేసుకోవడం సరైనది కాదని, ఇకనైనా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా బ్యాంక్ అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు.

# సెమీ కండక్టర్ పరిశ్రమపై ముందడుగు

## పెట్టుబడులు పెట్టడడానికి ఆసక్తి కనబర్చిన ఎంఎస్ఐఎం ప్రతినిధులు

**వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సిఎం బృందం భేటీ**

హైదరాబాద్:**జనవరి 18** (ప్రజావినికిడి,): సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్ర ప్రభు త్వం మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వ ఇచ్చిన ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులపై వారు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివరలో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి బృందానికి హామీనిచ్చింది. ఈ భాగస్వామ్యంతో రాష్ట్రంలో కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. సెమీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్‌లో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది.
మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీ కండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ చైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ చైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్. చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాల గురించి మంత్రి శ్రీధర్‌బాబు తెలియచేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని ఆయన అన్నారు.సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో భేటీ అయ్యింది. తెలంగాణతో వివిధ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణలకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారు వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతల గురించి తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు ఆయన అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని ఆయన నిర్ణయించారు.

# ఉగాదికి గద్దర్ అవార్డులు

**జనవరి 18** (ప్రజావినికిడి,):జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే చిత్రాలు, అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతీదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందచేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులను ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్‌లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

**(మొదటి పేజీ తరువాయి)**
మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్ర్య నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ వాసి

**తెలంగాణ కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు మృతి**

హైదరాబాద్,**జనవరి 18** (ప్రజావినికిడి,):రెండ్రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్ జిల్లా పూజారి కాంకేర్- మారేడుబాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన వారిలో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసు కాల్పుల్లో మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50లక్షల రివార్డు ఉంది. బడే చొక్కారావు (దామోదర్) స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి.
బీజాపుర్ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది.గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా బలగాలు మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీ బంకర్‌ను గుర్తించాయి. ఇందులో సొరంగల్ దేశవాళీ రాకెట్ లాంచర్లు, పెద్దఎత్తున యంత్రాలు, మందుగుండు సామగ్రి, విద్యుత్తు లైన్ నిర్మించే సిల్వర్ వైర్లు లభించాయి.

## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు**

**మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి**

హైదరాబాద్,**జనవరి 18** (ప్రజావినికిడి,): రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.ద

## తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తాం : నారా లోకేశ్

**దివంగత నేత ఎన్టీఆర్‌కు కుటుంబ సభ్యుల నివాళి**

హైదరాబాద్,**జనవరి 18** (ప్రజావినికిడి,):
ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్(లోని ఎన్టీఆర్ ఘాట్‌కు లోకేశ్ చేరుకున్నారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ గోడలు, పైకప్పు పెచ్చులు ఊడిపోవడం, గా÷-డ్గ÷న్‌లో ఏర్పాటు చేసిన లైట్లు విరిగిపడి ఉండటాన్ని లోకేశ్ గమనించారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను హెచ్ఎండీఏ అధికారులు పట్టించుకోవడం లేదంటూ అక్కడికి వచ్చిన ఎన్టీఆర్ అభిమానులు సైతం తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఇదేనా ఓ మహానేతకు ఇవ్వాల్సిన గౌరవం అంటూ మండిపడ్డారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమత్తు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కాగా, శనివారం ఉదయం నుంచీ ఎన్టీఆర్ ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబసభ్యులు, బంధువులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి దివంగత నేతకు నివాళి అర్పించారు. హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, జూ.ఎన్టీఆర్, కల్యాణ్ రామ్, లక్ష్మీపార్వతి, ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్రముఖులు వచ్చి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

## ఇది ప్రభుత్వం చేసిన హత్య

**(మొదటి పేజీ తరువాయి)** అ ప్పులు తీరక అన్నదాతలు బలవన్మరణాలకు పా ల్పడుతున్నా కాంగ్రెస్ సర్కారులో ఏమాత్రం చల నం లేదన్నారు.అధికారంలోకి రాగానే రైతులందరికీ 2లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి మాట తప్పడం, రైతు భరోసా ఎత్తకొట్టడం వల్లే దేవరావు బలయ్యారని, ఇది ఆత్మహత్య కానే కాదు.. ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యగానే తెలంగాణ రైతాంగం భావిస్తుందని పేర్కొన్నారు. దేవరావు మరణానికి కారణమైన ఈ ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. రైతు కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు సాగులో, పంట దిగుబడిలో నెంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అన్నదాతల ఆత్మహత్యల్లో దేశంలోనే నంబర్ వన్‌గా ఉండటం కాంగ్రెస్ సర్కారు చేతకానితనానికి నిలువెత్తు నిదర్శనమని వ్యాఖ్యానించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం19 జనవరి 2025

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి..



ప్రజావినికిడి, (నాంపల్లి):
ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్ని%శీ%టిని వెంటనే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్యాబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాల నేతలతో పూర్తిస్థాయిలో చర్చించి ఆర్థిక, ఆర్థికేతర సమస్యలన్నింటిని కూడా ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని సచివాలయంలో టీఎన్జీవో కేంద్ర సంఘ%శీ% అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి విన్నవించారు.వీరి వెంట అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు,నగర శాఖ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి పంతులు హరికృష్ణ, తెలంగాణ నాల్గో తరగతి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,ఖాదర్, మార్కెటింగ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి ముక్రం,ఇరిగేషన్ ఫోరం రాష్ట్ర కోశాధికారి పి. శ్రీనివాస్,ఏపీ నుండి తెలంగాణకు కేటాయించబడ్డ తెలంగాణ ఉద్యోగులు మహేందర్,ఖాజా, వహీద్,నర్సింగ్ రావు, రాజు,లక్ష్మీ నారాయణలు పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులతో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఒక్కొక్కటిగా మంజూరు చేస్తున్నామన్నారు. పెండింగ్ సమస్యలను ఫిబ్రవరి మొదటి వారంలో క్యాబినెట్ సబ్ కమిటి సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని తెలిపారు.ఉద్యోగులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉప ముఖ్యమంత్రి బట్టి హామీనిచ్చారు.

# పెబ్బేర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం మరియు పలు శంకుస్థాపనలు

## ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు ఎమ్మెల్యే మేఘారెడ్డి

## డా.బి.ఆర్ అంబేద్కర్ పార్కును ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



వనపర్తి జిల్లా/ వనపర్తి నియోజకవర్గం లోని పెబ్బేరు పట్టణంలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్,సెంట్రల్ లైటింగ్,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్,కల్వర్టులు వంటి పలు పనులకి ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు చేసిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి,పెబ్బర్ మున్సిపల్ చైర్మన్ ఏద్దుల కరుణ శ్రీ సాయినాథ్,తదనంతరం కొల్లాపూర్ చౌరస్తాలో డా.బి.ఆర్ అంబేద్కర్ పార్క్ ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఈ కార్యక్రమం లో పెబ్బర్ మున్సిపల్ చైర్మన్ ఏద్దుల కరుణశ్రీ సాయినాథ్,వైస్ చైర్మన్ కర్రెస్వామి,కౌన్సిలర్స్ పద్మా వెన్నయ్య,పార్వతీ మహేందర్ గౌడ్, గోపి బాబు,రామకృష్ణ,చిన్న ఎల్లారెడ్డి,మేకల సునీత ఎల్లయ్య,మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్స్ ఫరీదా బేగం,బోయ శ్రీదేవి,బి పి ఐజాక్,మున్సిపల్ అధికారులు మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కీ.శే.నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):




ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కీ.శే. నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి చౌరస్తాలో కమ్మ సేవ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్ మరియు అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కమ్మ సేవ సంఘం సభ్యులు బొడ్డు రవిశంకర్, మాజీ కౌన్సిలర్ రంగారావు, ఎస్. వీరబాబు, సురేష్, వేను, అమోగ నరేంద్ర, సురేంద్ర, శివరామ్ ప్రసాద్, సురేష్ బాబు, సాయి తులసి, ఝాన్సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎన్ఎంసిఅధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 130డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, శ్యామ్, నర్సింహా రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, రాజు చారి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రొత్తపేట డివిజన్ లోపలు సమస్యలపై జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ కు వివరిస్తున్న స్థానిక కార్పొరేటర్ పవన్ కుమార్..





ప్రజావినికిడి,(క్రొత్తపేట):
శనివారం రోజు కొత్తపేట డివిజన్ నాగేశ్వర్ నగర్ కాలనీ, గాయత్రి పురం,శ్రీ రామలింగేశ్వర కాలనీ లో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ పాటిల్ ఐఎఎస్, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పర్యటించడం జరిగింది.అనంతరం డివిజన్లో ఉన్నటువంటి సమస్యలను కార్పొరేటర్ పవన్ కుమార్ జోనల్ కమిషనర్ కు వివరించడం జరిగింది. గాయత్రి పురం నుంచి శ్రీ రామలింగేశ్వర కాలనీ మీదుగా వెళుతున్నటువంటి బాక్స్ డ్రైనేజీ లైన్ సగంలో ఆగిపోయిందని వెంటనే బాక్స్ డ్రైనేజ్ పనులు పూర్తిచేసేలా చూడాలని జోనల్ కమిషనర్ కు వివరించారు వారు బాక్స్ డ్రైనేజీ లైన్ పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించేలా చూస్తామని తెలియజేశారు. గతంలో తెలంగాణ పార్క్ అభివృద్ధికి హెచ్ఎండిఏ తీసుకోవడం జరిగిందని.పార్క్ అభివృద్ధి మధ్యలోనే ఆపివేయడం జరిగిందని కమిషనర్ కు వివరించారు.వారు వెంటనే జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో తెలంగాణ పార్క్ అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. కొత్తపేట్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ఎస్బిహెచ్ కాలనీ, ఆర్బిఐ కాలనీ, భరత్ నగర్,బాలాజీ నగర్ కాలనిలో రోడ్డు మార్గాలని దెబ్బతిన్నాయని ప్రజలు నడవలేని స్థితిలో ఉన్నారని వెంటనే నూతన రోడ్లను మంజూరు చేసేలా చూడాలని కమిషనర్ ని కోరడం జరిగింది. వారు వెంటనే డివిజన్ లో రోడ్డు సమస్యలు తీరేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.
డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసికి కాలనీ ప్రజలు ప్రతి ఒక్కరు సరైన సమయంలో ఎక్కువ మొత్తంలో టాక్స్ చెల్లిస్తున్నారని, కానీ తిరిగి కాలనీలు అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీ అభివృద్ధికి నిదులు మంజూరు చేయాలని డివిజన్లో సమస్యలు లేకుండా చూసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పవన్ కుమార్ జోనల్ కమిషనర్ కు తెలియజేశారు.ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ సుజాత , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ డి ఈ నవీన్ కుమార్, శానిటైజేషన్ డి ఈ చందన,బుచ్చయ్య, ఆర్టికల్చర్ సూపర్వైజర్ ఏఈ సత్యనారాయణ,ఎస్ ఆర్ ఎల్ కాలనీ అధ్యక్షుడు సుధాకర్, సత్యనారాయణ, నాగేశ్వర్ నగర్ కాలనీ సెక్రటరీ విజయభాస్కర్,రాకేష్ యాదవ్,యాదయ్య, కుమార్,నాయకులు పంచ రాజేష్ కుమార్, నాగేశ్వర్,ఎస్ ఎఫ్ ఎ ప్రేమ్,విజయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పరికి చెరువును కాపాడండి...

## హైడ్రా కమీషనర్ రంగనాథ్ రంగనాథ్ కు స్థానిక నాయకులతో కలిసి సిపిఐ వినతి.





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
%%జగత్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయం దగ్గర జరుగుతున్న కబ్జాల విషయం పై పరిశీలనకు విచ్చేసిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ ని జగత్గిరిగుట్ట స్థానిక అన్ని పార్టీల నాయకులతో కలిసి పరికి చెరువును కూడా పరిశీలించాలని కొరగా వారు పరికి చెరువును పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు హైడ్రా అదేవిదంగా రెవిన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని సర్వే చేయిస్తామని,చెరువును కబ్జా చేస్తున్న వాళ్ళను వదిలిపెట్టే ప్రసక్తే లేదని కచ్చితంగా జైలుకు పంపిస్తామని,హద్దులు ఏర్పాటు చేస్తామని అన్నారు. అదే విదంగా వచ్చే బుధవారం నాడు పరికి చెరువు అంశం పైన సమావేశం కూడా నిర్వహిస్తామని,దానికి అందరూ సహకరించాలని,పరికి చెరువు పరిరక్షణ కొరకు ఒక గ్రూప్ తయారు చేసి ఎప్పటికప్పుడు చెరువు పూడ్చివేత పై సమాచారం ఇవ్వాలని వారు కోరారు.పరికి చెరువును బాలకృష్ణ అనే వ్యక్తి కబ్జా చేస్తున్నాడని స్థానికులు తెలపగా బాలకృష్ణ కబ్జాచేస్తే కచ్చితంగా అరెస్టు చేస్తామని హెచ్చరించారు.అదే విదంగా జగత్గిరిగుట్ట దేవాలయం స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని,కుల సంఘాల పేరుతో కొందరు డబ్బులు వసులు చెయ్యడం,స్థలాలను అమ్ముకోవడం లాంటివి జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వాటిపైన కూడా సమగ్ర సమాచారాన్ని సేకరించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని బాద్యులను అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సిపిఐ నాయకులు యాదగిరి,వంశీ,కాంగ్రెస్ నాయకులునరేందర్రెడ్డి,సాయిపంతుల,ఆంజనేయులు, చారి, మహేష్,అరుణ్,బీజేపీ నాయకులు శేఖర్ యాదవ్,రాజు యాదవ్,సురేష్ రెడ్డి,స్థానిక బస్తి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మహిళ కాంగ్రెస్ లో సభ్యత్వం ఆధారంగానే పదవులు

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు



ప్రజావినికిడి,కుత్బుల్లాపూర్ :
మహిళ కాంగ్రెస్ లో సభ్యత్వం ఆధారంగానే పదవులు కట్టబెడుతున్నట్లు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు స్పష్టం చేశారు. శనివారం షాపూర్ నగర్ లోని శుభం హెూటల్ మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నియామకాలను ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సునీతారావు మాట్లాడుతూ మహిళలు కష్టపడితేనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు కష్టపడి పని చేసిన మహిళలకు పిసిసితో పాటు ప్రభుత్వ నామినేటెడ్ పదవులను కేటాయించాలని కోరారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 30 మంది మహిళల జాబితాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లకు అందజేసినట్లు ఆమె తెలిపారు. మహిళలకు సముచిత స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులుగా జాజాల రమ్య, మెరుగు సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలుగా జ్యోతి, జిల్లా సంయుక్త కార్యదర్శిగా శోభారాణి, దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షురాలిగా జూపల్లి శోభారాణి, దుండిగల్ మున్సిపల్6 అధ్యక్షురాలిగా ఖనీస్ ఫాతిమా కొంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలిగా మాధవి, ఏ బ్లాక్6 మహిళా అధ్యక్షురాలు రామగల్ల రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్యారాణి,121 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పటి కృష్ణవేణి,114 మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పొన్నంజి రజిత, 116 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోజమ్మ,115 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మారుతి,117 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భారతమ్మ,118 డివిజన్ అధ్యక్షురాలు జ్యోతి,119 డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కుత్బుల్లాపూర్ బి%% బ్లాక్ అధ్యక్షురాలిగా సొంటిరెడ్డి చైతన్య రెడ్డి, కుత్బుల్లాపూర్ బి బ్లాక్ ఉపాధ్యక్షురాలుగా యాస్మీన్ బేగం, 29 డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమ్మాజిలకు నియామక పత్రాలను అందజేశారు.

# వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కందుకూరు మండలం గౌడ సంఘం జనరల్ సెక్రెటరీ ఎరుకలి శ్రీనివాస్ గౌడ్



ప్రజావినికిడి,(కందుకూరు):
కందుకూరుమండలం. గుమ్మడవెల్లి గ్రామం గౌడ సంఘం అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్ వరంగల్ భద్రకాళి అమ్మవారిని కుటుంబ సభ్యులతో ధరించుకున్నారు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అమ్మవారి ఆశీస్సులు మా కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ప్రజలకు మరింత సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని మండల గ్రామ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో. ఉండాలని అమ్మవారి నీ వేదుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంపై పాట ఆడియో ఆవిష్కరణ

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
సామాజిక,సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన లో రంగరాజు రంగారావు రచించన సనాతన ధర్మంపై పాట ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం సూరారం కాలనీ, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి దేవాలయములో శనివారం జరిగింది.నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి, అవధాని, హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ పాల్గొని ఆడియో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాస్యబ్రహ్మ డా. శంకరనారాయణ మాట్లాడుతూ... సనాతన అంటే ఎల్లప్పుడు ఉండేదని, ఆది అంతం లేనిదని, అదే మన సనాతన ధర్మం గొప్పతనమని తెలిపారు, ఈ సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటుతూ రంగరాజు రంగారావు ఒక అద్భుతమైన పాటను రాయడం, దానికి రాయారావు విశ్వేశ్వర్ రావు స్వరకల్పన



చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో సనాతన ధర్మం విశిష్టతను తెలియజేస్తూ మద్యమద్యలో హాస్యాన్ని జోడించి సభికులను ఉత్తేజపరిచారు.సభాద్యక్షుడు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి, దాని గొప్పతనం గురించి రచయిత చక్కగా వివరించారని తెలిపారు. మన ధర్మం పై ఎన్నో దాడులు జరిగాయని, అయినా మన ధర్మం చెక్కుచెదరడం లేదని ఈ విషయాలను రచయిత వీణుల విందుగా పాటలో పొందుపరచడం విశేషమని పేర్కొన్నారు.పాట రచయిత రంగరాజు రంగారావు మాట్లాడుతూ అన్య మతస్థులు సనాతన ధర్మాన్ని తూలనాడటం తట్టుకోలేక ధర్మం విశిష్టతను తెలియపరిచేందుకే ఈ పాటను రచించినట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటి అద్యక్షుడు రవీందర్ యాదవ్, స్వరకల్పన రాయారావు విశ్వేశ్వర్ రావు, మంత్రి శేషారావు తదితరులు మాట్లాడుతూ సనాతన ధర్మం గొప్పతనాన్ని, పాట రచనా శైలిని చాటి చెప్పారు. ఈ పాటలో సనాతనం గొప్పతనం గురించి సుందరంగా పాటను తీర్చిదిద్దడం గొప్ప విషయం అని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సామంతపూడి మోహన రాజు,రామచంద్రారెడ్డి, వెంకటేష్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, సింహాచలం శ్రీధరాచార్యులు, పాపయ్య,సురేష్ శర్మ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ దేవి జాతర ఆహ్వానపత్రిక ను ఈటల రాజేందర్ కు అందజేస్తున్న కార్పొరేటర్ రావుల శేషగిరి..

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 డివిజన్ పరిధి గాజులరామారంలో చిత్తరమ్మ జాతర సందర్భంగా ఆహ్వాన పత్రిక మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి అందజేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు శంకర్ రెడ్డి, ప్రకాష్ శంకర్ రెడ్డి, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,రచ్చ చక్రధర్ నాయక్ బీజేపీ నాయకులు.



## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో

# ఘనంగా పల్లకీ సేవ..

### దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ



ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన బి లింగమయ్య గౌడ్ 1500, లక్ష్మీ కృష్ణారెడ్డి వెయ్యి రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారిని పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్,జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, మంచిరేవుల అశోక్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్, గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం...

### నార్సింగి కోకాపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): జనవరి 18:
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి కోకాపేట మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.
శనివారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ నార్సింగి మున్సిపల్ పరిధిలో గల 4,5,6,7వ వార్డులలో రూ.7.60 కోట్లతో కమ్యూనిటీ హాల్స్,మోడ్రన్ టాయిలెట్స్,సిసి రోడ్లు,డ్రైనేజీ అభివృద్ధి పనులను ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుందని గత ప్రభుత్వ అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా సంక్షేమం రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. నార్సింగ్,



కోకాపేట మున్సిపాలిటీ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందుకోసం అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పోరేషన్ ఛైర్మెన్ జ్ఞానేశ్వర్,మున్సిపల్ చైర్ పర్సన్ మైలరం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాల విజయ్,నార్సింగి అగ్రికల్చర్ మార్కెట్ ఛైర్మన్ కోట వేణు గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ ఛైర్మన్ తలారి



మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్స్ అరికే దుర్గేష్ యాదవ్,గంగిడి శివా రెడ్డి,పత్తి శ్రీకాంత్,పత్తి ప్రవీణ్ కె.లక్ష్మీ ప్రవల్లిక కిరణ్,గున్నాల అమరేందర్ రెడ్డి, జి.వెంకటేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణ మోహన్ రెడ్డి, డి ఈ నరేష్ కుమార్, మేనేజర్ యోగేష్ , ఏఈ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ముఖ్య ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లాకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి 11.45 నిమిషాలకు భువనగిరి పట్టణం చేరుకుంటారు.అనంతరం,హౌజింగ్ బోర్డ్, వంజర కాలనీలో స్వర్గస్తులైన పోత్నాక్ జ్యోతి (టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,భువనగిరి మున్సిపాలిటీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ సతీమణి) గారి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తారు.మధ్యాహ్నం 12.45 గంటలకు భువనగిరి పట్టణం నుంచి బయలుదేరి మ.2 గంటలకు హైదరాబాద్ చేరుకుంటారు.

## అబ్దుల్లాపూర్మెట్ చౌరస్తాలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి

### ఘనంగా నివాళులర్పించిన ఎన్టీఆర్ అభిమానులు




ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం అబ్దుల్లాపూర్మెట్ చౌరస్తా లో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆ మహా నీయుడికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిద్దాం..

### కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి..

### కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన షాద్ నగర్ బీజేపీ ముఖ్య నాయకులు..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్,భూపాల చారి, చెంది మహేందర్ రెడ్డి, వెంకటేష్ గుప్త,ప్యాట అశోక్,వంశీ కృష్ణ,చెట్ల వెంకటేష్,మల్చలం మురళి,ఎంకనోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ,అందరూ కలిసి కట్టుగా పని చేసి,పార్టీ ని బలోపేతం చేయాలనీ అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించే దిశగా అందరూ పని చేయాలనీ దిశానిర్దేశం చేశారు.షాద్ నగర్ నియోజకవర్గంలో అత్యధిక మెంబర్షిప్ అయినందున కార్యకర్తలను అభినందిస్తూ,క్రియాశీలక సభ్యత్వం చెసిన వారికీ శుభాకాంక్షలు తెలియజేసారు.కార్యకర్తలెవ్వరు అధైర్యపడొద్దని,పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి,పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు హరీష్ భూషణ్,బోయ కుర్మయ్య,మంగలి రామేష్,రొళ్ళు రఘురామ్ గౌడ్,హరీష్ ముదిరాజ్,ఈసరి సత్యనారాయణ,బోయ శంకర్,మల్చలం రాము,రణధీర్ గౌడ్,వినోద్ నాయక్,సాయి గౌడ్,వివేక్, రాధిక,అరవింద్,నర్సింహా, శంకర్ నాయక్,రవి నాయక్ ,శ్రీను,గణేష్ , తదితర ముఖ్య నేతలు యువమోర్చ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 108లో సీపీఆర్ చేసి శిశువు ప్రాణాలను కాపాడిన సిబ్బంది

మెదక్,**జనవరి 18** (ప్రజావినికిడి,): ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్యుల సలహాలు అక్షరాల నిజమని నిరూపించారు 108 సిబ్బంది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన శిశుశుకు శ్వాస ఇబ్బందులు తలెత్తాయి. వైద్యుల సూచన మేరకు వెంటనే చిన్నారిని 108 అంబులెన్స్లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా చిన్నారి గుండె ఆగిపోయింది. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఆ చిన్నారికి సీపీఆర్ చేశారు. పైలట్ నవీన్, ఈఎంటీ రాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడి ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆ చిన్నారి వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకుంటుంది. సకాలంలో సీపీఆర్ చేసిన 108 సిబ్బందిని చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పలువురు ప్రశంసించారు.

# అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

### తెలంగాణలా ఢిల్లీ ప్రజలను మోసం చేయాలని కుట్ర : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,**జనవరి 18** (ప్రజావినికిడి,):
ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలాగైతే మోసం చేశారో అలాగే ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు



కనిపించకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# మంచు ఫ్యామిలీలో తగ్గని మంటలు

## మంచు మనోజ్‌పై మోహన్‌బాబు ఫిర్యాదు - కలెక్టర్‌ను కలిసిన మనోజ్

హైదరాబాద్‌జనవరి 18 (ప్రజావినికిడి,):):మంచు ఫ్యామిలీలో మంటలు తగ్గేలా కనిపించడం లేదు. రోజుకో అంశంపై మంచు కుటుంబంలో గొడవలు బయటపడుతూనే ఉన్నాయి. ఇటీవల తిరుపతిలో మోహన్ బాబు కాలేజ్ వద్ద వివాదం గురించి మరువక ముందే మంచు ఫ్యామిలీలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఆస్తులకు సంబంధించి మోహన్‌బాబు మెజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. తన ఆస్తుల్లో ఉన్న అందర్నీ వెకేట్ చేయించాలంటూ జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్ బాబు ఫిర్యాదు చేశారు. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు అప్పగించాలని మోహన్ బాబు కోరారు. గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే ఉంటున్న విషయం తెలిసిందే. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లిలో ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ క్రమంలో తన అన్న మంచు విష్ణును ఉద్దేశిస్తూ మంచు మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇన్ని రోజులు జరుగుతున్న వివాదలకు తెర వేసే విధంగా మనోజ్ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. 'రండి ఇద్దరం కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఒక్కడినే వస్తాను ఏ ప్లేస్ కైనా వస్తాను. ఎవర్నీ అడ్డం పెట్టుకొని మాట్లాడాల్సిన అవసరం నాకు లేదు. నాన్నని, మహిళ, సిబ్బందిని అడ్డం పెట్టుకొని మాట్లాడవలసిన అవసరం లేదు. మన వద్ద ఉన్న




సమస్యని ఒక పరిష్కారం తీసుకొని వద్దాం. ఆరోగ్యకరమైన వాతావరణంలో చర్చలు జరుపుకుందాం' అంటూ మనోజ్ ట్వీట్ చేశారు. అయితే మనోజ్ ట్వీట్ చేసిన కొన్ని గంటల్లోనే మోహన్ బాబు ఈ విధంగా ఫిర్యాదు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అసలు మంచు కుటుంబంలో గొడవలు ఎప్పుడు సర్దుమణుగుతాయని అంతా అనుకుంటున్న పరిస్థితి.గత కొన్ని రోజులుగా మంచు ఫ్యామిలీలో గొడవలు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. ముఖ్యంగా మంచు మోహన్‌బాబు, విష్ణు. మనోజ్‌ల మధ్య ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. భూతగాదాల విషయంలో అదనపు కలెక్టర్‌ను మనోజ్ కలిశారు. కాగా.. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు అప్పగించాలని మోహన్ బాబు కోరారు.

గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే ఉంటున్నారు. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ ఫ్యామిలీ నివాసం ఉంటోంది. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లి ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసు మేరకు మంచు మనోజ్.. ఈరోజు అడిషనల్ కలెక్టర్ ముందు విచారణకు హాజరయ్యారు. కొంత సమాచారాన్ని కూడా మంచు మనోజ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో మంచు మనోజ్ మాట్లాడే అవకాశం ఉంది. అయితే జల్‌పల్లి ఘటనతో పాటు ఇటీవల తిరుపతిలో జరిగిన వివాదాలపై మంచు మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ పరస్పరం ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.మోహన్‌బాబు, విష్ణు ఒకటిగా ఉండిగా ఫిర్యాదు చేయగా.. మనోజ్ సింగిలాగే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదులపై పోలీసులు కూడా విచారణ చేశారు. ఇప్పుడు తాజాగా కలెక్టర్ ఇచ్చిన నోటీసులపై మంచు మనోజ్ విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం మనోజ్ విషయంలో కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు.. జల్‌పల్లిలో ఇంటి ఖాళీ చేయిస్తారా లేక మరేదైనా నిర్ణయం తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అలాగే విచారణ తర్వాత మనోజ్ స్పందన ఏంటి అనేది కూడా ఉత్కంఠగా మారింది.

# పెంచి పోషించిన ఉగ్రవాదమే పాక్‌ను దహిస్తోంది

## సీమాందర ఉగ్రవాదం ఇప్పుడు శాపంగా మారింది పాకిస్థాన్‌పై మండిపడ్డ విదేశాంగ మంత్రి జైశంకర్



ముంబయిజనవరి 18 (ప్రజావినికిడి,): తాను పెంచి పోషించిన ఉగ్రవాదమే ఇప్పుడు క్యాన్సర్‌లా దహించి వేస్తోందని పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. ' మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి.' అని జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు.భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.

# కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి... బీజేపీ-ఆమ్ ఆద్మీ పార్టీల మాటల యుద్ధం

జనవరి 18 (ప్రజావినికిడి,):



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కారుపై రాళ్ల దాడి జరిగింది. ఆయన ఈరోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆయన కారుపై రాళ్లను విసిరారు. రాళ్ల దాడిపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది.

బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ వేదికగా విమర్శించింది. ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఆ పార్టీ ఆందోళనకు గురవుతోందన్నారు. అందుకే కేజ్రీవాల్ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించింది. కేజ్రీవాల్ ప్రచారం చేస్తుండగా బీజేపీకి చెందిన కొందరు కాన్వాయ్‌పై రాళ్లు రువ్వారని వెల్లడించింది. ఇలాంటి చర్యలకు ఆమ్ ఆద్మీ పార్టీ భయపడదని స్పష్టం చేసింది. ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ఇందుకు సంబంధించి రాళ్ల దాడి వీడియోను ఆమ్ ఆద్మీ పార్టీ పోస్ట్ చేసింది.ఈ ఘటనపై బీజేపీ కూడా స్పందించింది. కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టిందని, వీరిని ఆసుపత్రికి తరలించినట్లు బీజేపీ నేత పర్వేశ్ వర్మ తెలిపారు. కేజ్రీవాల్ ముందున్న ఓటమిని గురించి ఆలోచిస్తూ ప్రజల ప్రాణాలకు ఉన్న విలువను కూడా మరిచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులను కలిసేందుకు తాను ఆసుపత్రికి వెళుతున్నానన్నారు.

# బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను చట్టం?

## మరింత సరళతరంగా ఉండేలా చర్యలు పాతచట్టంపై అధ్యయనానికి కమిటీ కసరత్తు చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం ?

న్యూఢిల్లీ,జనవరి 18 (ప్రజావినికిడి,): :కొత్త ఆదాయపన్ను చట్టం కోసం కేంద్రం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. ఆదాయ పరిమితి పెంచాలన్న డిమాండ్ మరోవైపు వస్తోంది. ఈ క్రమంలో దీనిని సంస్కరించాలన్న ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు సమాచారం. ఆదాయం పన్ను చట్టం-1961 స్థానంలో కొత్త ఆదాయం పన్ను చట్టం రానున్నదా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. వచ్చే బడ్జెట్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 'కొత్త ఆదాయం పన్ను బిల్లును ప్రతిపాదించనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయం పన్ను చట్టాన్ని సరళతరం చేసి కొత్త చట్టం తీసుకొస్తారు. ఐటీ రిటర్న్ దాఖలు చేసే పేజీల సంఖ్యను సుమారు 60శాతం తగ్గించి, సమగ్ర ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు.024 జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సర పూర్తిస్థాయి బ్జడెట్ ప్రవేశ పెడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఆరు నెలల్లో పాత ఆదాయం పన్ను చట్టం-1961పై సమగ్రంగా సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశ పెడతారు. కొత్త ఆదాయం పన్ను చట్టం రూపొందిస్తారు తప్ప ప్రస్తుత చట్టానికి సవరణలు కాదని అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం



ముసాయిదా బిల్లు కేంద్ర న్యాయశాఖ పరిశీలనలో ఉంది. మలి విడత బ్జడెట్ పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశ పెడతారని తెలుస్తున్నది.బడ్జెట్ పార్లమెంట్ సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ జరుగుతాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు మొదలవుతాయి. తొలుత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ కొనసాగుతాయి. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 సంవత్సరానికి బ్జడెట్ సమర్పిస్తారు. మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ మలి విడుత బ్జడెట్ సమావేశాలు జరుగుతాయి. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదిస్తే చట్టంగా మారుతుంది.పాత కాలం నాటి ఆదాయం పన్ను చట్టం -1961పై సమీక్షించి సమగ్ర నివేదిక తయారు చేయడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఒక అంతర్గత కమిటీ నియమించింది. సంక్షిప్తంగా, స్పష్టంగా తేలిగ్గా అర్థం చేసుకునే విధంగా ప్రతిపాదిత బిల్లు ఉంటుంది. వివాదాలు, వ్యాజ్యాలు తగ్గించడానికి పరిష్కార మార్గాలు ప్రతిపాదిస్తారు. పాత ఆదాయం పన్ను చట్టంలోని వివిధ అంశాలను సమీక్షించేందుకు 22 స్పెషలైజ్డ్ సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే చట్టం సమీక్షించడానికి ప్రజల నుంచి 6500 సూచనలు వచ్చాయి. ప్రస్తుతం చట్టం 298 సెక్షన్లు, 23 చాప్టర్లు కలిగి ఉంది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఆదాయం పన్ను చట్టం-1961లో వ్యక్తిగత ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ టాక్స్, గిఫ్ట్ టాక్స్, వెల్త్ టాక్స్ వస్తాయి.

# అప్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో నిందితుడి గుర్తింపు




హైదరాబాద్, జనవరి 18 (ప్రజావినికిడి,)::హైదరాబాద్‌లో కాల్పులకు తెగబడ్డ నిందితుడిని మనీశ్‌గా గుర్తించారు. ఇతడు బీహార్ రాష్ట్రానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. మనీష్‌తో బీహార్ రాష్ట్రానికి చెందిన మరో నిందితుడు జతకట్టాడు. వారం రోజుల క్రితం నిందితుల చోరీలు మొదలు పెట్టారు. ఛత్తీస్‌గడ్‌లో వారం రోజుల క్రితం ఏటీఎం సిబ్బందిని బెదిరించి రూ. 70 లక్షల రూపాయలు మనీష్ అండ్ కో కాజేశారు. అనంతరం గురువారం (జనవరి 16) బీదర్‌లో ఏటీఎం సెక్యూరిటీ గార్డ్‌ను హత్య చేసి రూ.93 లక్షలు మనీశ్ ఎత్తుకెళ్లాడు. బీదర్ నుంచి హైదరాబాద్ వచ్చిన మనీశ్.. అప్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపాడు. ఇప్పటికే మనీశ్‌పై బీహార్ ప్రభుత్వం రివార్డు ప్రకటించింది. గతంలోనూ మనీష్‌పై మర్డర్, దోపిడి కేసులు ఉన్నాయి. గతంలో కేసులు నమోదైనప్పుడు మనీష్ బార్డర్ దాటి నేపాల్ పారిపోయాడు. కేసుల తీవ్రత తగ్గాక ఇండియాకు వచ్చి మళ్లీ దోపిడీలకు పాల్పడుతున్నాడు మనీశ్. మనీశ్‌ను పట్టుకునేందుకు నాలుగు రాష్ట్రాల పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. తెలంగాణ, బీహార్, కర్ణాటక, ఛత్తీస్‌గడ్‌లో మనీశ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. హైదరాబాద్ అప్జల్‌గంజ్ కాల్పుల ఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. అప్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్ వెళ్లిన నిందితులు అక్కడ బట్టలు, బ్యాగులు కొనుగోలు చేశారు. తిరుమలగిరి వద్ద ఓ నిర్మానుశ్య ప్రదేశంలో బట్టలు, బ్యాగులు మార్చుకున్నారు. తిరుమలగిరిలో బ్యాగులను నిందితులు వదిలేశారు. ట్రాలీ బ్యాగ్‌ను అక్కడే వదిలేసి పారిపోయారు. సుచిత్ర వైపు నిందితులు పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ట్రాలీబ్యాగులను స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. దాదాపు పది బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఖచ్చితంగా కేసును చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.

# పరిశుభ్రత జీవితంలో భాగం కావాలి

## స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పవన్ కళ్యాణ్

గుంటూరుజనవరి 18 (ప్రజావినికిడి,):

స్వచ్ఛత అన్నది జీవితంలో భాగం కావాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 'స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని పవన్ కల్యాణ్ తెలిపారు. నంబూరులో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పారిశుద్ధ్య వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. కంపోస్ట్ యంత్రాలను పవన్ కల్యాణ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... పరిశ్రుభ్రత కల్చర్ అవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని అన్నారు. చెత్త నుంచి సంపద



సృష్టించవచ్చు అని పవన్ కల్యాణ్ తెలిపారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చిందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్షించారని అన్నారు. వెంటనే అద్భుతాలు ఆశించలేమని.. కానీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పవన్ కల్యాణ్ తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మొక్కలు నాటారు. పరిశుభ్రత ప్రాధాన్యత కరోనా సమయంలో అందరికీ తెలిసి వచ్చింది. పరిసరాలను శుభ్రంగా ఉంచటం అనేది ఏ ఒక్కరి వల్లో అయ్యేది కాదు.. అందరూ బాధ్యత తీసుకోవాలి. పరిశుభ్రత మన జీవితంలో భాగం కావాలని చంద్రబాబు ఆకాంక్ష. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అనేది తేలికైన విషయం కాదు. వెంటనే అద్భుతాలు ఆశించలేం కానీ.. ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు' అని పవన్ అన్నారు.

# వెంకటేశ్ గారిని చూసి భయపడ్డాను : సంక్రాంతి 'బుల్లిరాజు'!

**'బుల్లిరాజు' పాత్రతో పాప్యులర్ అయిన రేవంత్**
**వెంకటేశ్ గారు చాలా సరదాగా ఉంటారని వ్యాఖ్య**
**అనిల్ రావిపూడి గారు ఎంకరేజ్ చేశారని వెల్లడి**
**మహేశ్ బాబు గారు మెచ్చుకున్నారంటూ హర్షం**



సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 14వ తేదీన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా విడుదలైంది. తొలి ఆటతోనే హిట్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతోంది. ఈ సినిమా విడుదలైన తరువాత అందరి నోళ్లలో ఎక్కువగా నానిన పేరు 'బుల్లిరాజు'. ఈ సినిమాలో వెంకటేశ్ పదేళ్ల కొడుకు పాత్ర పేరు 'బుల్లిరాజు'. ఈ పాత్రను మాస్టర్ రేవంత్ పోషించాడు. ఫస్టాఫ్ అంతా కూడా ఈ పాత్రనే పడిపడి నవ్విస్తూ ఉంటుంది. తాజాగా సుమన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రేవంత్ మాట్లాడుతూ... "మాది భీమవరం దగ్గర 'గణపవరం'... నాకు ఇప్పుడు పదేళ్లు... 5వ క్లాస్ చదువుతున్నాను. నాకు పవన్ కల్యాణ్ గారు అంటే చాలా ఇష్టం. ఒక పొలిటికల్ వీడియోలో అనిల్ రావిపూడిగారు నన్ను చూసి ఈ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. 'మా నాన్నకు వచ్చిందే రెండు స్టెప్పులు...' అనే డైలాగ్ ను ఆడిషన్ లో చెప్పించారు... ఓకే చేశారు. ఈ సినిమా రిలీజ్ తరువాత ఎక్కడికి వెళ్లినా 'బుల్లిరాజు' అని పిలుస్తుంటే చాలా హ్యాపీగా అనిపిస్తోంది" అని అన్నాడు. "తొలిరోజున షూటింగులో వెంకటేశ్ గారిని చూసి భయపడ్డాను... అలవాటు లేని వాతావరణం కావడం వలన కొత్తగా అనిపించింది. కానీ వెంకటేశ్ గారు, అనిల్ రావిపూడి గారు చాలా సరదాగా మాట్లాడుతూ, నాలోని భయం పోగొట్టారు. అప్పటి నుంచి సింగిల్ టేక్ లోనే చేశాను. వెంకటేశ్ గారు నన్ను భోజనానికి పిలిస్తే వెళ్లాను... చాలా బాగా చూసుకున్నారు. మహేశ్ బాబు గారు కబురు చేస్తే వెళ్లాను... నేను చాలా బాగా చేశానని మెచ్చుకున్నారు" అని చెప్పాడు.

# మాడ్ స్క్వేర్.. ఫైనల్ గా అఫీషియల్ డేట్ వచ్చేసింది




మాడ్ బ్లాక్‌బస్టర్ తర్వాత ప్రేక్షకులను మళ్లీ నవ్వుల పంట పండించడానికి సిద్ధమవుతున్న చిత్రం మాడ్ స్క్వేర్. సినిమా మొదటి భాగం విడుదలై ప్రేక్షకులలో మంచి క్రేజ్ అందుకున్న తర్వాత రెండో భాగం ఎలా ఉంటుందో అనే ఉత్కంఠ ఎక్కువగా ఉంది. ఈ సినిమా ఎలాంటి టీజర్ లేకుండానే మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన పాటలు 'లడ్డూ గాని పెళ్లి' 'స్వాతి రెడ్డి' కూడా టాప్ ట్రెండింగ్ లిస్టులో మోత మోగిస్తుండడం విశేషం. సినిమాలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ కథనాయకులుగా కనిపించనున్నారు. ఇక ఫైనల్ గా మేకర్స్ ఈరోజు అధికారికంగా మాడ్ స్క్వేర్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ చిత్రాన్ని మార్చి 29న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది. "మరింత ఫన్ మీ కోసం, మరింత మాడ్‌నెస్ మీ ఊహలకు మించినది" అని మేకర్స్ తెలిపిన మాటలే సినిమాపై ఉన్న అంచనాలను చూపించాయి. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఆయన తన వినూత్న కథన శైలితో కామెడీ ట్రాక్స్ తో ప్రేక్షకులను మళ్లీ మెప్పించడానికి సిద్ధమయ్యారు. భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని సమకూర్చగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ సినిమాకు ఎడిటింగ్ అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. సూర్యదేవర నాగ వంశీ ఈ చిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఇక మాడ్ స్క్వేర్ 2023లో విడుదలైన మాడ్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఒక రేంజ్ లో క్లిక్కయ్యింది. అందుకే జెట్ స్పీడ్ లో సీక్వెల్ కూడా రెడీ చేసేశారు. ఫస్ట్ పార్ట్ లో ముగ్గురు కాలేజీ స్నేహితుల సాహసాలు, వారి చుట్టూ ఉండే హాస్యాస్పదమైన పరిస్థితుల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తింది. ఇప్పుడు మాడ్ స్క్వేర్ లో వారి పర్సనల్ లైఫ్ స్టైల్ ను చూపించనున్నారు. ముందు భాగాన్ని మించి మరింత వినోదాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదల అవుతుండగా, దీన్ని 2025 వేసవి సీజన్‌లో థియేటర్లలో పెద్ద పండుగగా మార్చాలని మేకర్స్ భావిస్తున్నారు. మరి మాడ్ స్క్వేర్ కామెడీ మళ్లీ అందరి మనసులు గెలుచుకుంటుందా? లేదా అనేది చూడాలి!

# నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ : బాలకృష్ణ



నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్రావీణ్యుడు ఎన్టీఆర్ అని సీనియర్ హీరో, హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు. తెలుగునాట నందమూరి తారక రామారావు విప్లవాన్ని తీసుకొచ్చారని వెల్లడించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని చెప్పారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్‌లో సోదరుడు రామకృష్ణతో కలిసి బాలకృష్ణ నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ అని, జాతికి మార్గదర్శకమన్నారు. అలాంటి మహనీయులకు మరణం ఎప్పటికీ ఉండదని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని ఎన్టీఆర్ స్థాపించారని రామకృష్ణ చెప్పారు. తొమ్మిది నెలల్లోనే తెలుగు ప్రజలు ఆయనను ముఖ్యమంత్రిని చేశారని వెల్లడించారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని ఎన్టీఆర్ చారని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా నివాళి అర్పించారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది.. నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది.. స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త.. స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో.. "అధికారం అంటే పేదల జీవితాలు మార్చేందుకు వచ్చిన అవకాశం" అని నిరూపించిన మాననీయులు ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందాం. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని.. తెలుగు జాతిని నెంబర్ వన్ చేసేందుకు కంకణబద్ధులై ఉన్నామని తెలుపుతూ.. ఆ యుగపురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# థమన్ వ్యాఖ్యలపై స్పందించిన చిరంజీవి

బాలకృష్ణ డాకు మహరాజ్ సక్సెస్ ఈవెంట్‌లో సంగీత దర్శకుడు ఎస్ ఎస్ థమన్ తెలుగు సినిమా గురించి మాట్లాడుతూ.. ఎమోషనల్ అయ్యాడు. విజయం అనేది ఎంత డబ్బు పెట్టిన దొరకదు. అది వచ్చినప్పుడు ఇచ్చే ఎనర్జీ వేరు. మనం లైఫ్‌లో చాలా ముందుకు పోవడానికి సక్సెస్ చాలా ఉపయోగపడుతుంది. సక్సెస్ లేకపోతే నేను ఫిలిం నగర్‌కి కూడా వెళ్లేవాడిని కాదు. అయితే ఒక సక్సెస్ వచ్చిందని చెప్పడానికి కూడా ఇప్పుడు నిర్మాతలకు చెప్పబుద్ది కావడం లేదు. అలా చేబితే అతడిపై నెగిటివ్‌గా ట్రోల్ చేయడం.. నెగిటివ్‌గా ట్రెండ్ చేయడం జరుగుతుంది. మీరు చేసే నెగిటివ్ ట్రోల్స్ చేయడం వలన నిర్మాతల జీవితాలు ఎఫెక్ట్ పడుతున్నాయి. నేను ఎందుకు చెబుతున్నాను అంటే ఈరోజు ప్రపంచం మొత్తం తెలుగు సినిమాను చాలా గర్వంగా చూస్తుంది. తెలుగు సినిమా ఇప్పుడు ఒక వెలుగు వెలుగుతుంది. ఇప్పుడు ఏ సినిమా ఇండస్ట్రీకి వెళ్లిన తెలుగులో ఒక సినిమా చేయాలి అని అడుగుతున్నారు. మనమే మన సినిమాని చంపేసుకుంటుంటే ఏం బ్రతుకు బ్రతుకుతున్నాం అనేది అర్థం కావాట్లేదు. విపరీతమైన ట్రోల్స్ వలన బాధగా ఉంది. ఒక సక్సెస్‌ని నిజంగా చెప్పుకోలేకపోతున్నాం. ఇది ఎంత దురదృష్టకరం. మీరు పర్సనల్‌గా కొట్టుకొండి కానీ సినిమాను చంపేయకండి. నేను అదే వేడుకుంటున్నాను అంటూ థమన్ చెప్పుకోచ్చాడు. అయితే ఈ వ్యాఖ్యలపై మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. డియర్ థమన్ నిన్న నువ్వు మాట్లాడిన మాటలు హృదయాల్ని తాకేలా ఉన్నాయి. ఎప్పుడూ సరదాగా మాట్లాడుతూ వుండే నీలో ఇంత ఆవేదన వుండడం నాకు ఒకింత ఆశ్చర్యంగా కూడా అనిపించింది. కానీ మనసు ఎంత కలత చెందితే నువ్వింతగా స్పందించావో అని అనిపించింది. విషయం సినిమా అయినా క్రికెట్ అయినా మరో సామజిక సమస్య అయినా సోషల్ మీడియా వాడుతున్న ప్రతి ఒక్కరు తమ మాటల తాలూకు ప్రభావం ఆ వ్యక్తుల మీద ఎలా వుంటుందని ఆలోచించాలి. మనం పాజిటివ్ గా వుంటే ఆ ఎనర్జీ మన జీవితాలని కూడా అంతే పాజిటివ్ గా ముందుకు నడిపిస్తుంది. గాడ్ బ్లెస్ యూ థమన్ అంటూ చిరు రాసుకోచ్చాడు.



# బ్లాక్‌లో మెరిసిన ఎన్టీఆర్-నీల్ హీరోయిన్



'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాలో నిఖిల్‌కు జోడీగా నటించిన ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఈ అమ్మడికి పెద్ద సినిమాలు ఏమీ పడలేదు. కానీ కన్నడంలో మాత్రం ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తూ వస్తోంది. ముఖ్యంగా ఈ అమ్మడు చేసిన సప్త సాగరాలు దాటి సినిమా రెండు పార్ట్‌లకు మంచి స్పందన దక్కింది. ఆ సినిమా రెండు భాగాలను తెలుగు ప్రేక్షకులు చూసి ఆదరించారు. అందుకే తెలుగులో ఈ అమ్మడు డైరెక్ట్ సినిమా మళ్లీ ఎప్పుడు చేస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు తెలుగులో ఈ అమ్మడు ఎన్టీఆర్‌కి జోడీగా నటించబోతుంది. సప్త సాగరాలు దాటి సినిమాలో నటనతో మెప్పించిన ఈ అమ్మడు అందంతోనూ ఆకట్టుకుంటూ ఉంది. సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లోనే కాకుండా స్కిన్ షోతోనూ ఈ అమ్మడు ఆకట్టుకుంది. పలు సార్లు సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసిన ఈ అమ్మడు ఈసారి సింపుల్ అండ్ స్వీట్ అనిపించే విధంగా బ్లాక్ ఔట్ ఫిట్‌లో సందడి చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు బ్లాక్ ఔట్ ఫిట్‌లో ఈమె అందానికి ఫిదా అవుతున్నారు. బ్లాక్ డ్రెస్ ఈమెకి బాగా సెట్ అయ్యింది. గతంలో షేర్ చేసిన ఫోటోలతో పోల్చితే ఈ ఫోటోలు మరింత ఆకర్షణీయంగా ఉన్నాయంటున్నారు. ఎన్టీఆర్‌తో ఈమె నటించబోతుంది అంటూ నందమూరి ఫ్యాన్స్ ఈ పోటోలను తెగ షేర్ చేస్తున్నారు. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇటీవలే ఎన్టీఆర్‌తో సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రారంభించాడని, ఈ నెల చివరి వారంలో ఎన్టీఆర్ సైతం షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నాడు అంటూ వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. అంతే కాకుండా ఎన్టీఆర్ కి జోడీగా రుక్మిణి వసంత్ నటిస్తున్నట్లుగా వస్తున్న వార్తల విషయంలో ఇప్పటి వరకు అటు నుంచి కానీ, ఇటు నుంచి కానీ ఎలాంటి స్పందన రాలేదు. త్వరలోనే ఆ విషయమై అధికారికంగా ప్రకటన వస్తుందేమో చూడాలి.

# శివుని ఆజ్ఞతోనే 'కన్నప్ప' చిత్రం రూపుదిద్దుకుంటోంది: మంచు విష్ణు



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం భారీ ఎత్తున రూపొందుతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. 2025 ఏప్రిల్ 25న ఈ సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ ప్రమోషన్స్ కు బెంగళూరులో తెర లేచింది. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో మంచు విష్ణు, దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్, సీనియర్ నటుడు శరత్ కుమార్, స్టార్ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా, కన్నడ నిర్మాత రాక్ లైన్ వెంకటేశ్ పాల్గొన్నారు.డైనమిక్ హీరో విష్ణు మంచు మాట్లాడుతూ... "కన్నప్ప ప్రమోషన్స్‌ను కన్నడ నేల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ గారు మొదటి సారిగా కన్నప్ప చిత్రాన్ని చేశారు. ఆ తరువాత శివ రాజ్ కుమార్ గారు కూడా చేశారు. తెలుగులో స్వర్గీయ శ్రీ కృష్ణంరాజు గారు బాపు రమణ దర్శకత్వంలో కన్నప్ప చేశారు. మళ్లీ ఇప్పుడు మేం కన్నప్ప కథను చెప్పబోతోన్నాం. కన్నప్ప ఎవరు? ఆయన కథ ఏంటి? ఆయన చేసిన గొప్ప కార్యాలు ఏంటి? అని ఈ తరానికి క్లియర్‌గా చూపించాలనే ఈ కన్నప్ప సినిమాను చేస్తున్నాం. ముఖేష్ కుమార్ సింగ్ బుల్లితెరపై ఓ లెజెండ్. మహాభారతం సీరియల్‌ను అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియా నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. శరత్ కుమార్ గారు సెట్‌కి ఆన్ టైంకి వచ్చేవారు. ప్రభు దేవా అన్న అడిగిన వెంటనే మా ప్రాజెక్ట్ కోసం వచ్చారు. అసలు ఈ కథను అనుకున్నప్పుడు రాక్ లైన్ వెంకటేష్ గారికే ఫోన్ చేసి చెప్పాను. అద్భుతంగా ఉంటుంది చేయ్ అని ధైర్యాన్ని ఇచ్చారు. శివుని ఆజ్ఞతోనే ఈ చిత్రం ప్రారంభమైందని అనిపిస్తుంది. నాకు ఈ కన్నప్ప ఎంతో ప్రత్యేకం. ఆర్ఆర్ అవ్వక ముందే రాక్ లైన్ వెంకటేష్ గారు ఈ మూవీని చూశారు. అద్భుతంగా వచ్చిందని భరోసానిచ్చారు. ఇక ఆ శివుని ఆశీస్సులతో మేం ఏప్రిల్ 25న రాబోతున్నాం" అని వివరించారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613